క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెనమలూరు: కానూరులో ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ ఆపరేషన్స్ పి.హరిబాబు అన్నారు. ఆయన శనివారం వివరాలు తెలుపుతూ కానూరు విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు. దీని కారణంగా జేఆర్డీ టాటా ఎస్టేట్ ఇండస్ట్రీయల్ ప్రాంతం, కలప్పనానగర్‌లో విద్యుత్ ఉండదని, స్థానికులు సహకరించాలని కోరారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి చర్యలు

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రహదారులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆయన శనివారం పోరంకి గద్దె రామ్మోహన్ ఆర్టీసీ కాలనీలో అంతర్గత రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.33 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు చేస్తున్నామన్నారు. ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనుల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, టీడీపీ నేతలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో ఈసీసీ డే



పెనమలూరు: ఎర్లీ చైల్డ్ ఉడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీడే)ను అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం నిర్వహించారు. వణుకూరు, గోసాల, గంగూరు గ్రామాలలో ఈసీసీడేను పెద్ద ఎత్తున చేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో లక్ష్మయ్య మాట్లాడుతూ ఈసీసీడే వలన పిల్లలు చైతన్యం పొందుతారన్నారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి 20 వరకు అంకెలు చెప్పటం, పిల్లల చేత రోల్ ప్లే, కూరగాయల మార్కెట్‌లో కూరగాయాలు ఎలా కొనాలో వివరించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశాలు, మహిళా సంరక్షణ కార్యదర్శి, తల్లులు, గర్భిణులు, చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భోజన పథకం ప్రారంభం

ఉయ్యూరు: మండలంలోని ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోలి వసంతకుమార్, డీవైఈఓ పద్మారాణి, ఎంఈఓ సుధారాణి, ప్రిన్సిపాల్ విజయ, నాయకులు వెనిగళ్ల వెంకట కుటుంబరావు, కాకాని శ్రీనివాసరావు, పొట్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కడవకొల్లు ఎంపీయూపీ పాఠశాలలో శతాబ్ది వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ మంత్రి వడ్డె శోభనాద్రీశ్వరరావు పాల్గొన్నారు. సర్పంచ్ మంగినేని సుధారాణి, ఎంపిడిఓ శేషగిరిరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ చిన్నారి, అభివృద్ధి కమిటీ చైర్మన్ అరికపూడి రాజేంద్రప్రసాద్, హెచ్‌ఎం శ్రీధర్ పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

చెత్త ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన కారు



రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం గూడవల్లి జాతీయ రహదారిపై శనివారం ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈనాడు కార్యాలయం సమీపంలో జాతీయ రహదారిపై పారిశుద్ధ్య పనులకు ఉపయోగించే పంచాయతీ ట్రాక్టర్‌ను కారు ఢీ కొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. పెనమలూరుకు చెందిన విద్యార్థిని పెద అవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో పీజీ అభ్యసిస్తోంది. తన కారులో కళాశాలకు వెళ్లుతుండగా గూడవల్లి రాగానే జాతీయరహదారికి ఒక పక్కగా ఆపి విధి నిర్వహణలో ఉన్న ట్రాక్టర్‌ను అదుపు తప్పి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఒక పక్కకు పల్టీ కొట్టింది. కారు, ట్రాక్టర్ పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. పారిశుద్ధ్య కార్మికులకు, కారులో ప్రయాణించే విద్యార్థినికి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థిని కారును అక్కడే వదిలేసి ఆటోలో కళాశాలకు వెళ్లిపోయింది. ధ్వంసమైన ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయిస్తానని విద్యార్థిని తండ్రి హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

బీజేపీ మండల అధ్యక్షుడి ఎన్నిక

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండల బీజేపీ అధ్యక్షుడిగా పెరికీడు గ్రామానికి చెందిన కెల్ల చింతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఎన్నికల అధికారి శేషుకుమార్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. పార్టీ నేతలు సింగవరపు భాస్కర గణేష్, తోట మురళీ, జింకా నలగామరాజు పాల్గొన్నారు.

పసుపు రైతుల్లో గుబులు

- వ్యాపిస్తున్న దుంప కుళ్లు తెగులు
- దిగుబడులపై ప్రభావం చూపుతోందని రైతుల ఆందోళన
- సస్యరక్షణ చర్యలు చేపట్టాలంటున్న శాస్త్రవేత్తలు



ప్రొద్దుటూరులో దుంప కుళ్లు తెగులు ఆశించిన పసుపు తోట

కంకిపాడు: పసుపు రైతుల్లో దుంప కుళ్లు తెగులు గుబులు రేపుతోంది. పసుపు దుంప ఊరే సమయంలో ఈ తెగులు వ్యాప్తి చెందుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తెగులు ప్రభావం దిగుబడులపై అధికంగా ఉండనుండటంతో దిగాలు పడుతున్నారు. ప్రధాన వాణిజ్య పంటల్లో పసుపు పంట ముఖ్యమైంది. పచ్చ బంగారంగా పిలిచే పసుపు సాగు పట్ల రైతులు ఆసక్తి చూపుతారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 1406.102 హెక్టార్లలో పసుపు పంట సాగయింది. కడప, మైదుకూరు, ప్రగతి, శీలం ఇతర స్థానిక రకాలను ఎంపిక చేసుకుని రైతులు సాగు చేసుకున్నారు.

వెంటాడుతున్న కష్టాలు..

ఈ ఏడాది పసుపు రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి. మార్చి, ఏప్రిల్‌లో పంట చేతికి అందిన తరుణంలో క్వింటా పసుపు కొమ్ములు ధర రూ.15 వేలు వరకూ పలికింది. మార్కెట్‌లో ధరను చూసి సంతోషించే లోపు క్రమంగా ధర తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం క్వింటా ధర రూ.11,400 వరకు ఉంది. అయితే జూన్‌లో తొలకరి వర్షాలతో పసుపు సాగు చేపట్టారు. ఎకరాకు ఆరు పుట్లు (పుట్టు అంటే 225 కిలోలు) చొప్పున విత్తనం నాటారు. విత్తనానికి గతంలో ఎన్నడూ లేని విధంగా పుట్టుకు రూ.10 వేలు వెచ్చించి పెట్టుబడులు పెట్టారు. సాగు ఆరంభంలోనే పెట్టుబడులు అధికమై సాగు వ్యయం కూడా భారమైంది. పంట ఆశాజనకంగా ఎదుగుతున్న తరుణంలో సెప్టెంబరులో భారీ వర్షాలు, కృష్ణానదికి సంభవించిన వరద కారణంగా పసుపు పంటకు అపార నష్టం వాటిల్లింది. పంట దెబ్బతినగా ప్రస్తుతం 1,406 హెక్టార్లలో వివిధ ప్రాంతాల్లో పసుపు పంట సాగవుతోంది.

దుంప కుళ్లుతో దిగులు..

వాతావరణ పరిస్థితులు, దుంప ఊరే సమయంలో వ్యాపించే దుంప కుళ్లు తెగులు ప్రస్తుతం పసుపు తోటల్లో కనిపిస్తోంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల వ్యవసాయశాఖ, శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. పర్యటనలో భాగంగా పసుపు తోటల్లో దుంప కుళ్లు/వేరుకుళ్లు తెగులు ఉన్నట్లు నిర్ధారించారు. పసుపు దుంప ఊరే సమయంలో తెగులు వ్యాప్తి చెందటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. పంట చేతికి అందే సమయంలో దిగుబడులపై ప్రభావం ఉంటుందని రైతులు దిగులు చెందుతున్నారు. ఎకరాకు ఐదు నుంచి పది పుట్ల వరకూ దిగుబడుల్లో వ్యత్యాసం ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు.

తెగులు లక్షణం ఇదీ..

- మొక్కల చుట్టూ నీరు నిలబడి ఉండటం.
- మురుగు పోయే మార్గం లేక రోజుల తరబడి నీరు నిల్వ ఉండటం.
- పొటాష్, వేపపిండి ఎరువులను సక్రమంగా వాడకపోవటం వల్ల తెగులు వ్యాప్తి చెందుతుంది.
- తెగులు వ్యాప్తి చెందిన పొలంలో ముదురు ఆకులు వాడిపోయి గోధుమ రంగుకు మారి చివరికి వాడిపోతాయి.
- తెగులు వ్యాప్తిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ఉత్తమం.

సస్యరక్షణ చర్యలు మేలు

పసుపు పొలాల్లో దుంప కుళ్ల తెగులు ఉండటాన్ని గుర్తించాం. తెగులు నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల మెటలాక్సిల్ లేదా బెలైటాక్స్ కలిపి మొక్కల మొదళ్లలో పోసుకోవాలి. దీని వల్ల తెగులు వ్యాప్తి అరికట్టవచ్చు. ఒక కిలో ట్రైకోడెర్మా, 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండిలో కలిపి వారం రోజుల పాటు పైరు ఎదుగుదలకు అనుకూల పరిస్థితుల్లో నీటి తడి ఇచ్చి వెంటనే చల్లుకోవాలి.

– డాక్టర్ వి.మంజువాణి,
శాస్త్రవేత్త, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం

సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం



వీరబ్రహ్మేంద్రనాయక్‌ను పరామర్శిస్తున్న దేవభక్తుని చక్రవర్తి

ఉయ్యూరు: సంక్షేమ పథకాల అమలులో కూటమి సర్కారు విఫలమైందని వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయ కర్త దేవభక్తుని చక్రవర్తి అన్నారు. పట్టణంలోని నాగన్నగూడెంలో వైఎస్సార్ సీపీ నాయకుడు గుంజా ఎలీషా గుండెపోటుతో మృతి చెందాడు. పార్టీ శ్రేణులతో కలిసి చక్రవర్తి శనివారం ఎలీషా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కాకాని గిరిజన కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న 15వ వార్డు కౌన్సిలర్ ఎం.లక్ష్మి తనయుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు వీరబ్రహ్మేంద్రనాయక్‌ను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్రవర్తి మాట్లాడుతూ భూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు గద్దెనెక్కాక ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవితాలకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబుకలాం, కౌన్సిలర్లు డాక్టర్‌జంపాన పూర్ణిమ, గుంజా సుధాకర్, నాయకులు జంపాన కొండలరావు, అబ్దుల్ సద్దాం, సలీంబేగ్, కాగిత శివ, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

కంకిపాడు: అనారోగ్యంతో మృతి చెందిన కలపాల దావీదు కుటుంబానికి వైఎస్సార్ సీపీ బాసటగా నిలిచింది. ఎస్సీ సెల్ మండల నేత కలపాల వజ్రాలు సోదరుడు కలపాల దావీదు అనారోగ్యంతో స్వగ్రామమైన తెన్నేరులో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవభక్తుని చక్రవర్తి గ్రామానికి వెళ్లి దావీదు భౌతికకాయానికి నివాళులర్పించారు. తనవంతుగా కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, కుటుంబానికి భరోసా కల్పించారు. నేతలు కలపాల వజ్రాలు, బందెల సుబ్బారావు, జుజ్జవరపు శేషయ్య, ఎం.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన బ్రెయిలీ



బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

కంకిపాడు: అంధుల అక్షరశిల్పి లూయిస్ బ్రెయిలీ అని ఎంఈఓ కేఎస్‌వీ ప్రసాద్ కొనియాడారు. లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు పట్టణంలోని భవిత కేంద్రంలో శనివారం నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈఓ ప్రసాద్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ జీవితం ఆదర్శప్రాయమన్నారు. ప్రతి ఒక్కరూ న్యూనతాభావంతో దిగులు చెందకూడదన్నారు. కార్యక్రమంలో కంకిపాడు జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం జీబీకే సుధారాణి, ఎంపీఎంపీ పాఠశాల హెచ్‌ఎం పి.సాంబశివరావు, ఐఈ రిసోర్సు టీచర్లు పీవీడీ నాగేశ్వరి, ఎం.దీప్తి పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు అందించారు.

గన్నవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి ఎంఈఓ- 2 ఎం.కమల పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చూపులేని అంధులు విద్యను అభ్యసించడానికి లిపిని కనిపెట్టిన బ్రెయిలీ వారి జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. చీకటిని జయించిన ఆయన జయంతిని ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఆత్మనూన్యతాభావం విడనాడి బ్రెయిలీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. జీజీహెచ్ సదరం కోఆర్డినేటర్ చార్లెస్, సిల్వర్‌జూబ్లీ స్కూల్ హెచ్‌ఎం ఝాన్సి, రిసోర్స్ టీచర్స్ పి. శ్రీనివాసరావు, ఎస్.రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

అపూర్వం.. స్వర్ణోత్సవ సంబరం



స్వర్ణోత్సవ సంబరాల్లో పూర్వ విద్యార్థులు, బ్రదర్లు

గన్నవరం: స్థానిక వీఎస్.సెయింట్‌జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఐబై ఏళ్ల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు తిరిగి ఒకే వేదికపై కలుసుకున్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. అప్పటి గురువులను సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్ అధ్యక్షతన ఈ వేడుకల్లో 60 మంది పూర్వ విద్యార్థులు, ఏడుగురు సీనియర్ బ్రదర్లు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వర్ణోత్సవ సంబరాలకు దేశవిదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తరలిరావడం సంతోషకరమన్నారు. పాఠశాలలో నేర్పిన ప్రేమ- సేవా నినాదంతో సమాజాభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకురావడం అభినందనీయమన్నారు. పాఠశాల మొదటి విద్యార్థి తిరుమల తోడర్‌మల్, పూర్వ విద్యార్థులైన ప్రముఖ సినీ నిర్మాత కేఎల్.నారాయణ, పారిశ్రామికవేత్త సురేంద్రబాబు, పాఠశాల నిర్వాహక బ్రదర్లు జాకోబ్, కేఎం.జోసఫ్, జయకో, బాలశౌరి, సంతోష్‌కుమార్, సీజే.థామస్, జిమ్మికురియోకోస్, భల్లాజోసఫ్, జయబాలన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

16 నుంచి సమ్మె చేస్తాం

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో చెత్త తరలించే వ్యాన్ డ్రైవర్లకు గత మూడు నెలలుగా జీతాలు లేవని, సమస్య వెంటనే పరిష్కరించని పక్షంలో ఈ నెల 16వ తేదీ నుంచి సమ్మె చేపడతామని సీపీఎం, సీఐటీయూ నేతలు, వ్యాన్ డ్రైవర్లు తెలిపారు. శనివారం పోరంకిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ భవానిప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నేతలు మాట్లాడుతూ చెత్తతరలించే వ్యాన్ డ్రైవర్లకు జీతాలు చెల్లించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందన్నారు. గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికి మూడు తేదీలు చెప్పి జీతాలు ఇవ్వలేదని ఆందోళణ వ్యక్తం చేశారు. న్యాయం జరగని పక్షంలో ఈ నెల 16 నుంచి సమ్మె చేపడతామన్నారు. సీఐటీయూ మండల కార్యాదర్శి ఉప్పాడ త్రిమూర్తి, షేక్ మస్తాన్‌వలి, వ్యాన్ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు నరేంద్ర, నరసింహారావు, పలువురు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తు చేయండి

పెనమలూరు: మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవడర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ భవానిప్రసాద్ అన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ వివిధ రకాల సేవలు అందిస్తున్న టీవీ, ఏసీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, గీజర్ మెకానిక్‌లు, వృత్తి సంబంధిత సేవలు వడ్రంగి, ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్ తదితర సేవలు అందించే వారికి నైపుణ్య, సాంకేతిక శిక్షణ ఇస్తామన్నారు. వారికి సర్టిఫికెట్ ఇచ్చి హోమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా ఆన్‌బోర్డు జీవనోపాధి కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 8, 9 తేదీలలో పోరంకి 3వ నంబర్ సచివాలయం వద్దకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 79016 75645, 94932 00858 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

10న ముగ్గుల పోటీలు

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీన సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఆర్. కిషోర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.3 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2 వేలు, తృతీయ బహుమతిగా రూ.1,500, నాల్గవ బహుమతిగా రూ.వెయ్యి నగదు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ముగ్గులు, రంగులను తెచ్చుకోవాలని, ఉప్పు, రసాయనాలు వినియోగించకూడదని సూచించారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 8వ తేదీలోపు 98850 68099 నంబర్‌కు ఫోన్‌చేసి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

స్టడీ మెటీరియల్ అందజేత

పెనమలూరు: ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ పెనమలూరు మండల శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానియేల్ మాట్లాడుతూ 300 మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశామన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు టైటాస్‌పాల్, జిల్లా ఉపాధ్యక్షుడు పీవీ.కృష్ణమోహన్, మండల అధ్యక్షుడు అబ్దుల్‌కాలిక్, కార్యదర్శి కె.పిచ్చేశ్వరరావు, స్వరూపారాజు పలువురు పాల్గొన్నారు.

ఉంగుటూరు: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థి, విశ్రాంత అధ్యాపకుడు కొయ్యగూరపాడు గ్రామానికి చెందిన దోనేపూడి రంగారావు తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, సరస్వతి జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శనివారం ఎంఈవో- 2 జె.సాంబశివరావు పంపిణీ చేశారు. హెచ్‌ఎం సీహెచ్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ పులి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒడిశా గవర్నర్‌ను కలిసిన బీజేపీ నేతలు

పెనమలూరు: ఒడిశా రాష్ట్ర గవర్నర్‌ను జిల్లా బీజేపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఒడిశా గవర్నర్‌గా డాక్టర్ కంభంపాటి హరిబాబును కేంద్ర ప్రభుత్వం నియమించింది. పదవీ బాధ్యతలు చేపట్టడంతో ఆయనను ఒడిశా రాజ్‌భవన్‌లో బీజేపీ నేతలు కలిసి అభినందనలు తెలిపామని ఆ పార్టీ నాయకులు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నేతలు వల్లూరు శ్రీమన్నారాయణ, జమ్ముల శ్యామ్‌కిషన్, ఆర్.లక్ష్మీపతి, తుమ్మల అంజిబాబు, పియూష్ దేశాయ్ పలువురు పాల్గొన్నారు.

కుల జాబితాలో తప్పులను సరిచేయండి



విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండలంలోని గ్రామ సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన షెడ్యూల్ కులం (మాదిగ) జాబితాల్లో కొన్ని తప్పిదాలను సరిచేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల తహసీల్దార్ బి.సుగుణకు శనివారం వినతి పత్రం అందజేశారు. మాదిగ కులస్తులకు బదులుగా మాల కులస్తులని కొన్ని తప్పులు ఉన్నాయని, వాటిని సరిచేయాలని వెంకటేశ్వరరావు కోరారు. హిందూ మతానికి బదులు క్రిష్టియన్ అని, ఆధార్ కార్డ్, రేషన్‌కార్డు కలిగివున్న పేర్లు సైతం కొన్ని జాబితాలో లేకపోవడం గుర్తించామని వాటిని కూడా సరిచేయాలని కోరారు. ఇలాంటి పొరబాట్ల వల్ల ఎస్సీ వర్గీకరణకు అవాంతరాలుగా వచ్చే వీలున్నందున సరిచేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీ ఇన్‌చార్జి, ఎంఎస్ నాయకులు మంద వేణుమాదిగ, చిల్లిముంత కోటేశ్వరరావు మాదిగ ఉన్నారు.

కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

పెనమలూరు: మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతిగా ఉందని, రైతులు నివారణకు చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త, శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి అన్నారు. ఆమె శాస్త్రవేత్తల బృందంతో శనివారం తాడిగడపలో కత్తెర పురుగు ఆశించిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. గ్రామ రైతుసేవా కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతంగా ఉందన్నారు. రైతులు కత్తెర పురుగు నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలని పలు సూచనలు చేశారు. వేప సంబంధిత మందులు 1500 పీపీఎం ఎకరాకు లీటరు చొప్పున పిచికారీ చేయాలన్నారు. దీంతో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా ఉత్పత్తిని నివారించవచ్చని తెలిపారు. పురుగు ఉధృతి అధికంగా ఉంటే స్పైనిటోరం 200 మిల్లీలీటర్లు లేదా స్పైనోసాడ్ 60 మీ.లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మీ.లీ ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. బొగ్గు కుళ్లు తెగులు కూడా వస్తుందని, జీవశిలీంద్రాలు ఉపయోగించాలని అన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, ఏడీఏ ఎం.సునీల్, ఏవో కనకమేడల శైలజ, వీఏఏలు వర్ధిని, శ్రీవాణి పాల్గొన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ సంస్థ RRB: ఇండియన్ బ్యాంక్‌చే ప్రాయోజితం)
కంకిపాడు బ్రాంచి, కృష్ణా జిల్లా

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద
విషయం : సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి వద్ద మీ లోన్ అకౌంట్ హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 50030089152.

[illegible]

06-11-2024 నాటికి రూ. 14,46,702/- [illegible]

[illegible]

తేది : 07-11-2024
స్థలం : గుడివాడ
అధీకృత అధికారి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్

సప్తగిరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ సంస్థ RRB: ఇండియన్ బ్యాంక్‌చే ప్రాయోజితం)
తాడిగడప బ్రాంచి, కృష్ణా జిల్లా

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద
విషయం : సప్తగిరి గ్రామీణ బ్యాంక్, తాడిగడప బ్రాంచి వద్ద మీ లోన్ అకౌంట్ హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 50034023500.

[illegible]

06-11-2024 నాటికి రూ. 18,60,287/- [illegible]

[illegible]

తేది : 07-11-2024
స్థలం : గుడివాడ
అధీకృత అధికారి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్

సప్తగిరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ సంస్థ RRB: ఇండియన్ బ్యాంక్‌చే ప్రాయోజితం)
కంకిపాడు బ్రాంచి, కృష్ణా జిల్లా

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద
విషయం : సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి వద్ద మీ లోన్ అకౌంట్ ప్లాట్ లోన్ (ఇన్నూరు ల్యాండ్ లోన్) అకౌంట్ నెం. 50030335122.

[illegible]

06-11-2024 నాటికి రూ. 18,85,188/- [illegible]

[illegible]

తేది : 07-11-2024
స్థలం : గుడివాడ
అధీకృత అధికారి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్

సప్తగిరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ సంస్థ RRB: ఇండియన్ బ్యాంక్‌చే ప్రాయోజితం)
తాడిగడప బ్రాంచి, కృష్ణా జిల్లా

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద
విషయం : సప్తగిరి గ్రామీణ బ్యాంక్, తాడిగడప బ్రాంచి వద్ద మీ లోన్ అకౌంట్ ప్లాట్ లోన్ అకౌంట్ నెం. 50038480424.

[illegible]

06-11-2024 నాటికి రూ. 18,43,799/- [illegible]

[illegible]

తేది : 07-11-2024
స్థలం : గుడివాడ
అధీకృత అధికారి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్